TGTEL / 25 / A3750
https://nijamenijayathi.com


..నిజమే..
# నిజాయితీ

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య  సంపుటి 1 సంచిక 02  ప్రింటర్ : గుండూర్ శ్యామ్ . సోమవారం 17 నవంబర్ 2025  వెల 4:00

"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.



# మహిళలకు సీతక్క శుభవార్త.. త్వరలో మీరే లక్షాధికారులు!



**నిజాయితీ, హైదరాబాద్ :**
తెలంగాణ రాష్ట్రంలోని మహిళలకు మంత్రి సీతక్క శుభవార్త చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని చెప్పిన ఆమె మహిళా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టిందని పేర్కొన్నారు. కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి వారిని కోటీశ్వరులుగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు అన్ని విధాలుగా ప్రభుత్వం చేయూతని ఇస్తుందని సీతక్క తెలిపారు.

హైదరాబాద్ తరహాలో రాష్ట్రంలో మరిన్ని మహిళా శక్తి బజార్లు రాష్ట్రంలో మహిళా శక్తి విషయంలో ఆమె శుభవార్త చెప్పారు. గ్రామీణ ప్రాంతాల ఉత్పత్తులు, అమ్మకాలు మరియు ప్రచారం కోసం మాదాపూర్ శిల్పారామంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి బజార్ తరహాలో హైదరాబాద్ నగరంలో మరిన్ని మహిళా శక్తి బజార్లను ఏర్పాటు చేస్తామని సీతక్క తెలిపారు. గ్రామీణ మహిళలు ఉత్పత్తి చేసే వస్తువులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని సీతక్క హామీ ఇచ్చారు.

గ్రామీణ ఉత్పత్తులను నేరుగా మహిళలు విక్రయించే వేదికలు నిన్న హైదరాబాద్లోని ప్రజా భవన్ లో జరిగిన మండల సమాఖ్య నూతన అధ్యక్షుల రాష్ట్రస్థాయి సదస్సులో పాల్గొన్న మంత్రి సీతక్క స్వయం సహాయక సంఘాల బలోపేతంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. గ్రామీణ ఉత్పత్తుల అమ్మకాలు, ప్రచారం కోసం మహిళా శక్తి బజార్లను ఏర్పాటు చేస్తామని చెప్పిన సీతక్క మహిళలు తయారు చేసిన అనేక ఉత్పత్తులు, ఆహార ఉత్పత్తులు, ఇతర వస్తువులను నేరుగా విక్రయించడం కోసం ఇవి వేదికగా మారుతాయన్నారు. రాష్ట్రంలో కోటి మందిని స్వయం సహాయక సంఘాలలో చేర్చే ప్లాన్ దీని ద్వారా మధ్యవర్తుల సమస్యలు ఉండవని, పూర్తి లాభాలు దక్కుతాయని సీతక్క తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను స్వయం సహాయక సంఘాలలో చేర్చడం ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయాలనేది ప్రభుత్వ లక్ష్యమని సీతక్క పేర్కొన్నారు. నవంబర్ 19వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా మహిళా శక్తి బలోపేతం కోసం విస్తృతమైన కార్యక్రమాలు చేపడతామన్నారు. స్త్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలి మహిళల ఆర్థిక , సామాజిక సాధికారత పై అవగాహన కల్పించడం కోసం కృషి చేస్తామన్నారు. మహిళలను ప్రోత్సహించడం, వారికి రుణాలు ఇవ్వడం, వ్యాపారాలు నిర్వహించేందుకు సహాయం చేయనున్నట్టు సీతక్క పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చే స్త్రీనిధి వంటి రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొత్తంగా సీతక్క మహిళల అభ్యున్నతికి వారికి ఆర్థిక భరోసా ఇవ్వడానికి మరిన్ని కొత్త కార్యక్రమాలను చేస్తామని చెప్పడం స్వయం సహాయక సంఘాల మహిళలకు నిజంగా శుభవార్త.

# కన్న తండ్రే కాల యముడై.. కొడుకు, కూతురుకు మాజాలో విషం కలిపి !!




**నిజాయితీ, కరీంనగర్ :**
కరీంనగర్ జిల్లా వావిలాలపల్లిలో ఓ హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. మానసిక అంగవైకల్యంతో బాధపడుతున్న తన ఇద్దరు పిల్లలను విషప్రయోగం చేసి, గొంతు నులిమి చంపేందుకు తండ్రి ప్రయత్నించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ దుర్ఘటనలో ఒకరు మృతి చెందగా.. మరొకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన మొత్తం స్థానికులను షాక్‌కు గురి చేసింది. దీంతో ఈ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. పోలీసుల సమాచారం ప్రకారం.. మల్లేశం-పోచమ్మ దంపతుల అసలు స్వస్థలం మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం వెంకటరావుపేట. ఉద్యోగ సంబంధిత కారణాల వల్ల గత ఏడేళ్లుగా వీరు కరీంనగర్‌లోని వావిలాలపల్లిలో నివసిస్తున్నారు. గత కొంతకాలంగా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు కూడా అంత బాగోలేదని స్థానికులు చెబుతున్నారు. నిందితుడు మల్లేశం తన కొడుకు ఆశ్రిత్, కూతురు అర్చనలకు మజా బాటిల్‌లో విష పదార్థాలు కలిపి ఇచ్చాడు. పిల్లలు విషపూరిత పానీయం తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లిన తర్వాత.. వారి గొంతును నులిమి చంపేందుకు కూడా ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. దారుణం అనంతరం మల్లేశం అక్కడి నుంచి పారిపోయాడు. అయితే పని ముగించుకొని ఇంటికి చేరిన తల్లి పోచమ్మ పిల్లలను అపస్మారక స్థితిలో గమనించడం ఘటనను వెలుగులోకి తెచ్చింది. ఆమె స్థానికుల సహాయంతో ఇద్దరినీ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ కూతురు అర్చన మృతి చెందగా, కొడుకు ఆశ్రిత్ పరిస్థితి ఇంకా ఆందోళనకరంగానే ఉందని వైద్యులు తెలిపారు. పిల్లలు పుట్టిననాటినుండే మానసిక అంగవైకల్యంతో బాధపడుతున్నారు. వారిని చూసుకోవడంలో వచ్చిన ఇబ్బందులు, పెరుగుతున్న ఖర్చులు, మానసిక ఒత్తిడి మల్లేశాన్ని ఈ ఘోర నిర్ణయం తీసుకొని ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఇక ఇది ఏ పరిస్థితుల్లోనూ సమర్థించలేనని, ఇది పూర్తిగా హత్యాయత్నమేనని పోలీసులు స్పష్టం చేశారు. ఘటన తర్వాత పరారైన మల్లేశం కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చేపట్టారు. హత్య, హత్యాయత్నం, విషప్రయోగం వంటి పలు కీలక సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై గ్రామస్థులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

# బీహార్ ఫలితాల తర్వాత మోదీతో సంబంధాలపై చంద్రబాబు క్లారిటీ



**నిజాయితీ, న్యూ ఢిల్లీ :**
బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తిరుగులని విజయాన్ని అందుకుంది.. జనతాదళ్ (యునైటెడ్)- భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని ఎన్డీఏ కూటమి. 202 సీట్లతో విజయదుందుభి మోగించింది. ఆర్జేడీ-కాంగ్రెస్ కూటమి మట్టికరిచింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా 35 స్థానాలకే పరిమితమైంది. బీజేపీ- 91, జేడీయూ- 81 స్థానాల్లో గెలిచాయి. ముఖ్యమంత్రిగా నితీష్ కుమార్ వరుసగా అయిదోసారి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

బీహార్ ఫలితాలపై.. తాజాగా ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించడంపై ఏపీ చంద్రబాబు నాయుడు మాట్లాడారు. పీటీఐకి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ప్రశంసించారు. ప్రజలకు సుపరిపాలన అందించడమే సరైన రాజకీయమని, దీన్ని బీహార్ ఫలితాలు మరోసారి నిరూపించాయని అన్నారు.

కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ ఎన్డీఏ ఇదే ఫార్ములాను అనుసరిస్తోందని, ఈ విషయంలో మోదీ నాయకత్వం ఓ కొత్త బెంచ్ మార్క్ ను సృష్టించిందని చెప్పారు.

మోదీకి బాగా తెలుసు.. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ద్వారా సాధికారత సాధించవచ్చనే విషయాన్ని బీహార్ ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయని చంద్రబాబు పేర్కొన్నారు. 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుండి మోదీ నిలకడగా ఎన్నికల్లో గెలుస్తూ వస్తోన్నారని చెప్పారు. ప్రజలతో ఎలా సంభాషించాలో, దేశాన్ని ఎలా ముందుకు నడిపించాలో, ఎలా పని చేయాలో ఆయనకు బాగా తెలుసునని కితాబిచ్చారు.

మహారాష్ట్ర తర్వాత బీహార్‌లో అసెంబ్లీల్లో బీజేపీ బలం పెరగడం వల్ల ఎన్డీఏ కూటమిలో భాగస్వామ్యుల పాత్ర తగ్గుతుందా అనే ప్రశ్నకు చంద్రబాబు బదులిచ్చారు. అలాంటి పరిస్థితి

2వ పేజీలో

# నితీష్ సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఎంలు!: ప్రమాణస్వీకారం ఎప్పుడంటే?



**నిజాయితీ, న్యూ ఢిల్లీ :**
బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అఖండ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పుడు అందరి దృష్టి నూతన సర్కారు ఏర్పాటుపై ఉంది. ఎన్డీయే కూటమి ఏకంగా 202 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించగా.. మహాఘట్‌బంధన్ కేవలం 35 సీట్లకే పరిమితమైంది. ఈ అద్భుత విజయం తర్వాత కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు ఎన్డీయే కూటమి నేతలు చర్యలు చేపట్టారు. అయితే మరోసారి బీహార్ ముఖ్యమంత్రిగా నితీష్ కుమార్ కొనసాగుతారని ఎన్డీయే వర్గాలు పేర్కొన్నాయి. నవంబర్ 19 లేదా 20 తేదీలలో నూతన సర్కారు కొలువుదీరే అవకాశాలు ఉన్నట్లు తెలిపాయి. మంత్రివర్గ ప్రమాణస్వీకారానికి పట్నాలోని గాంధీ మైదానం వేదిక కానున్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, బీజేపీ రాష్ట్రాల సీఎంలు, కేంద్ర మంత్రులు హాజరయ్యే అవకాశాలున్నాయి. సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కోసం ఇప్పటికే ఏర్పాట్లు జరుగుతున్నాయి.

బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ఎన్నికల సంఘం ఆదివారం (నవంబర్ 16, 2025) రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర అర్లేకర్‌కు అధికారికంగా సమర్పించనుంది. ఎన్నికల ఫలితాలను గవర్నర్‌కు సమర్పించిన తర్వాత, కొత్త అసెంబ్లీ ఏర్పాటుకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేయబడుతుంది. కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు ముందు జరగాల్సిన కొన్ని కీలక పరిణామాలు ఈ విధంగా ఉండనున్నాయి. సోమవారం (నవంబర్ 17) మంత్రివర్గ సమావేశం జరిగే అవకాశముంది. ఈ సమావేశంలో ప్రస్తుత అసెంబ్లీని రద్దు చేయడానికి ఆమోదం తెలిపే తీర్మానాన్ని ఆమోదించే అవకాశం ఉంది. ఆ తీర్మానం ఆమోదించబడిన వెంటనే, ప్రస్తుత ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తన రాజీనామాను గవర్నర్‌కు సమర్పిస్తారు. ఈ చర్యతో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు అధికారికంగా చర్యలు ప్రారంభమవుతాయి. కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం నవంబర్ 19 లేదా 20 తేదీల్లో ఉండే అవకాశం ఉంది. ఈ తుది తేదీని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ షెడ్యూల్‌ను బట్టి నిర్ణయించనున్నారు. ఎన్డీఏ కూటమి శాసనసభాపక్ష నేతగా నితీష్ కుమార్ మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన తర్వాత, ఆయన గవర్నర్‌ను కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి తమ బలాన్ని ప్రదర్శిస్తారు.

ఏ పార్టీకి ఎన్ని మంత్రి పదవులు ప్రస్తుతం జేడీయూకు చెందిన సీనియర్ నాయకులు లలన్ సింగ్, సంజయ్ ఝా ఢిల్లీలో మకాం వేయడంతో, ఏ పార్టీకి ఎన్ని మంత్రి పదవులు దక్కుతాయనే దానిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. సమాచారం ప్రకారం, ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల మధ్య మంత్రిత్వ శాఖల పంపిణీపై ప్రాథమిక అంగీకారం కుదిరింది. తుది ప్రకటనకు ముందు స్వల్ప మార్పులు ఉండే అవకాశం ఉంది. ఎమ్మెల్యేల సంఖ్య ప్రాతిపదికన మంత్రి పదవుల కేటాయింపు జరిగే అవకాశం ఉంది. అలా చూస్తే.. లిజేడీయూ -13-14 మంది (ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సహా) లిబీజేపీ - 15 - 16 మంది (ఎక్కువ మంది ఎమ్మెల్యేలు ఉన్నందున) లిలోక్‌జనశక్తి పార్టీ (రామ్ విలాస్) - 3 మంత్రి పదవులు లిహిందుస్థానీ అవామ్ మోర్చా - 1 మంత్రి లిరాష్ట్రీయ లోక్ మోర్చా - 1 మంత్రి

## బీహార్ ఫలితాల తర్వాత మోదీతో సంబంధాలు........

మొదటి పేజీ తరువాయి

రాబోదని తేల్చి చెప్పారు. అవన్నీ కూడా ఊహాజనిత ప్రశ్నలని వ్యాఖ్యానించారు. ఈ విజయాన్ని ఎన్డీఏ ఐక్యతకు అద్దం పట్టిందని పేర్కొన్నారు. ఎన్డీఏలో తెలుగుదేశానికి ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తలేదని అన్నారు. మోదీని విమర్శించడంపై 2018లో ఎన్డీఏ కూటమి నుంచి బయటికి రావడం, ప్రధాని మోదీని తీవ్రంగా విమర్శించడం, అప్పట్లో ఆయనతో సన్నిహిత సంబంధాలు లేకపోవడం వంటి అంశాలను చంద్రబాబు తోసిపుచ్చారు. మోదీతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని, వాటిపట్ల తాను సంతోషంగా ఉన్నానని పేర్కొన్నారు. దేశానికి మోదీ వంటి నాయకులు కావాలని, తాను నిజంగా ఆయనను అభినందిస్తున్నానని అన్నారు. గతంలో ఉన్న విభేదాలు ఇప్పుడు తొలగిపోయాయా అనే ప్రశ్నకు సమాధానమిస్తూ మోదీతో వ్యక్తిగత సమస్యలు ఎప్పుడూ లేవని చెప్పారు. అని బదులిచ్చారు. మోదీ నాయకత్వాన్ని నమ్ముతున్నారు.. ఇప్పుడు ప్రజలు మోదీ నాయకత్వాన్ని నమ్ముతున్నారని, సంక్షేమం, అభివృద్ధి, సుస్థిరమైన పాలన, సుపరిపాలన ద్వారా సాధికారత అనే కొత్త మోడల్ ను ఆయన సృష్టించారని అన్నారు. 12 సంవత్సరాల క్రితం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత ఇప్పుడు ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని పేర్కొన్నారు. సుస్థిర ప్రభుత్వం కొనసాగుతున్నందువల్లే ఇవన్నీ జరుగుతున్నాయని ఆయన అన్నారు.

# పత్తి కొనుగోళ్లపై ఉద్దేశపూర్వకంగానే కేంద్రం కొర్రీలు పెడుతోంది : కెటిఆర్

**నిజాయితి, హైదరాబాద్ :**
పత్తి కొనుగోళ్ల విషయంలో కేంద్రంలోని బిజెపి సర్కార్ ఉద్దేశపూర్వకంగా కొర్రీలు పెడుతోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. గతంలో ఎకరాకు 12 క్వింటాళ్ల వరకు కొనుగోలు పరిమితి ఉండగా, దాన్ని ఏకంగా 7 క్వింటాళ్లకు తగ్గించడం రైతులకు మరింత ఇబ్బందిగా మారిందన్నారు. జిన్నింగ్ మిల్లుల అవినీతి అంటూ కుంటి సాకులు చెబుతూ కేవలం ఏడు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తే, మిగిలిన పంటను రైతులు ఎక్కడ అమ్ముకోవాలని ప్రశ్నించారు. మరోవైపు జిన్నింగ్ మిల్లుల పైన కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరి వలన జిన్నింగ్ మిల్లులు ఒకేసారి ప్రారంభం కాకపోవడం కూడా రైతుల విక్రయాలకు ఆటంకంగా మారిందని పేర్కొన్నారు. ఇప్పటికీ పలు జిల్లాల్లో పత్తి కొనుగోలు ఆగిపోయింది అన్నారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జిన్నింగ్ మిల్లుల కేటగిరీల విభజనను నిరసిస్తూ సోమవారం నుంచి జిన్నింగ్ మిల్లులు మరోసారి బంద్‌కు పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. నెల రోజుల్లో సిసిఐ కేవలం 1.12 లక్షల టన్నుల పత్తిని మాత్రమే కొనుగోలు చేసిందని, ఈ సీజన్‌లో అంచనా



వేసిన 28.29 లక్షల టన్నుల ఉత్పత్తితో పోలిస్తే ఇది అత్యంత స్వల్పమని చెప్పారు. కేవలం రాజకీయాలపైనే దృష్టి సారించకుండా, రాష్ట్రంలో నెలకొన్న పత్తి కొనుగోళ్ల సంక్షోభంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మొత్తం 325 జిన్నింగ్ మిల్లులకు గాను 256 మిల్లులు మాత్రమే ఓపెన్ చేసి, మిగిలిన వాటిని కూడా తెరవకుండా రైతులను ఇబ్బందులకు గురిచేయడం ప్రభుత్వాల ఉద్దేశపూర్వక నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.
మరోవైపు రైతులు తమ పత్తిని అమ్ముకునేందుకు కపస్ మొబైల్ యాప్ కచ్చితంగా వినియోగించాలన్న నిబంధన సడలించాలని, రైతులు పత్తి ఎప్పుడు తీసుకువస్తే అప్పుడు కొనుగోలు చేసే అవకాశం ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలోని పత్తి రైతన్నల సమస్యలను దృష్టిలో ఉంచుకొని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీకి ఒక ప్రతినిధి బృందాన్ని పంపించి కేంద్రం పైన ఒత్తిడి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. గతంలో ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్రం మొండికి వేసినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్‌తో పాటు మంత్రుల బృందం ఈ అంశంలో ప్రత్యేకంగా చొరవ చూపిన విషయాన్ని గుర్తు చేశారు. వెంటనే కేంద్రంపైన ఒత్తిడి తీసుకువచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రకటించాలని కెటిఆర్ డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్‌తో తమకెలాంటి విభేదాల్లేవు : అసదుద్దీన్ ఒవైసీ

**నిజాయితి, హైదరాబాద్ :**
జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో పార్టీతో సంబంధం లేకుండా వ్యక్తిగతంగా మాత్రమే నవీన్ యాదవ్‌కు మద్దతిచ్చామని ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలపై ఆయన స్పందిస్తూ తాము కాంగ్రెస్ కు మద్దతిచ్చినట్లు భావించడం సరికాదన్నారు. బిఆర్ఎస్ పార్టీతో తమకు ఎలాంటి విభేదాలు లేవని అసదుద్దీన్ స్పష్టం చేశారు. కెసిఆర్ అయినా, తానైనా తమ పార్టీలకు ఏది మంచిదనిపిస్తే అది చేసుకుంటూ వెళ్తామని తెలిపారు. నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సీమాంచల్‌కు వెళ్లనున్న ఓవైసీ బీహార్ అసెంబ్లీ



ఎన్నికల్లో ఐదు స్థానాలు కైవసం చేసుకున్న మజ్లిస్ పార్టీలో ఆనందోత్సవాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం 23 స్థానాల్లో పోటీ చేసింది. ఐదు స్థానాల్లో విజయం సాధించడం ద్వారా తమ సిట్టింగ్ స్థానాలను నిలుపుకుంది. ఈ నేపథ్యంలో అసదుద్దీన్ ఓవైసీ అక్కడి ప్రజలను కలిసి ధన్యవాదాలు తెలిపేందుకు ఈ నెల 21, 22 తేదీల్లో బీహార్‌లోని సీమాంచల్ వెళుతున్నారు. ఈ విషయాన్ని అసదుద్దీన్ ఎక్స్ వేదికగా తెలిపారు.

## స్పెషల్ లోక్ అదాలత్ ద్వారా 940 కేసులు పరిష్కారం - జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ రఘునాథ్



**నిజాయితి, నాగర్‌కర్నూల్ :**
రాజీ మార్గమే రాజ మార్గం అని జిల్లాలో నిర్వహించిన స్పెషల్ లోక్ అదాలత్ లో భారీగా కేసులను పరిష్కరించుకున్నారం చేసుకున్నారు.

జిల్లావ్యాప్తంగా ప్రత్యేక లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని, వీటి ద్వారా 940 కేసులు పరిష్కార మయ్యాయని, సైబర్ క్రైమ్ 54 కేసుల్లో 9 లక్షలు రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేశారని జిల్లా ఎస్పీ తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన 940 కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు 201, ఈ పెట్టి కేసులు -328, డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు 358, సైబర్ కేసులు 54 పరిష్కరించడం ద్వారా 8,98,186 రూపాయలు బాధితులకు అందజేశారని తెలిపారు. రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయసేవాది .కారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సిపిఐ రాష్ట్రజాతను విజయవంతం చేయండి




**నిజాయితి, నాగర్‌కర్నూల్ :**
సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపులో భాగంగా ఈనెల 16న గద్వాల జిల్లా కేంద్రం నుంచి బయలుదేరిన బస్సు జాత 17న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చేరుకుంటున్నదని నాగర్ కర్నూల్ పట్టణం నుంచి సోమవారం మధ్యాహ్నం తెలక పెల్లికి చేరుకోనున్న బస్సు జాతకు ఘన స్వాగతం పలికి విజయవంతం చేద్దామని సిపిఐ తెలకపల్లి మండల కార్యదర్శి వేనిపల్లి రవీందర్ పిలుపునిచ్చారు. ఈ జాత సోమవారం ఉదయం (17న ఉదయం) 10 గంటలకు తిమ్మాజీపేటకు జాత చేరుకుంటుందని, అక్కడి నుండి బిజినేపల్లి, నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని తెలిపారు. అనంతరం తెలకపల్లి మీదుగా అచ్చంపేట మీదుగా సాయంకాలం దిండి వద్ద నల్గొండ జిల్లాకు జాతాను అప్పజెప్పడం జరుగు తుందని తెలిపారు. 100 సంవత్సరాల కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఉత్సవాలను దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్న తరుణంలో ఈ రాష్ట్ర జాత జిల్లాకు రావడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ జాతకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ సిపిఐ ఎమ్మెల్సీ నల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇతర పార్టీ నాయకులు నాయకత్వం వహిస్తున్నారని జిల్లాలో జాత ప్రవేశించినపటి నుంచి జిల్లా సరిహద్దు దాటేంతవరకు జిల్లా పార్టీ నాయకత్వం పార్టీ శ్రేయోభిలాషులు కార్యకర్తలు జిల్లా ప్రజలు ఈ జాతాకు స్వాగతం పలికే కార్యక్రమంలో పెద్ద ఎత్తున తరలిరావాలని జిల్లా కేంద్రంలో నిర్వహించే బహిరంగ సమావేశానికి పెద్ద ఎత్తున హాజరుకావాలని ఫయాజ్ పిలుపునిచ్చారు.

## తల్లిదండ్రులకు పాదుక పూజ వారి త్యాగాలకు, ప్రేమకు, కృతజ్ఞతకు గుర్తింపు....

### పిల్లలకు సేవ బాధ్యత గౌరవించడం నేర్పుతుంది... శ్రీపురంలో తల్లిదండ్రులకు వైభవంగా పాదుక పూజ... శాస్త్రోక్తంగా శ్రీ సత్య సాయి వ్రతం...

**నిజాయితి, నాగర్‌కర్నూల్ :**
భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా శ్రీ సత్యసాయి సేవా సమితి నాగర్ కర్నూల్ వారి అనుబంధ కార్యక్రమంలో భాగంగా శ్రీపురంలో గ్రామోత్సవం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.
ఆదివారం నాడు ఉప్పల తిరుపతయ్య, పుష్ప దంపతులచే సత్యసాయి వ్రతాన్ని స్వామివారి భక్తులచే శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీపురం లోని బాల వికాస్ విద్యార్థులచే 11 మంది తల్లిదండ్రులకు పాదుక పూజను వేదమంత్రో చరణల మధ్య నిర్వహించారు.తల్లిదండ్రుల పాదుక పూజ చేయడం అనేది వారి త్యాగాలకు ప్రేమకు కృతజ్ఞతలు తెలిపి ఒక విశిష్టమైన ప్రక్రియ అని అన్నారు.వారిని గౌరవించడమే కాకుండా సేవ చేయాలనే బాధ్యతలు పిల్లలకు నేర్పుతుందని కుటుంబ బాంధవ్యాలను బలోపేతం చేస్తుందని,తల్లిదండ్రులను దైవ సమానంగా చూడాలని భారతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తుందని అన్నారు. శ్రీపురం గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న కార్మికులను ,గ్రామ పరిధిలో వైద్య ఆరోగ్య సేవలు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి అందిస్తున్న ఆశా వర్కర్లలను సత్య సాయి సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.అనంతరం స్వామివారి విభూతి ప్రసాదం,తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాదాన్ని సామూహికంగా పంపిణీ చేశారు.స్వామివారి సేవకులు రాఘవ నందన్ స్వామివారి భక్తి పూర్వక విషయాలను వివరించారు. అనంతరం గ్రామంలో బాబా వారి పల్లకి సేవ ఆధ్యాత్మిక భజనలతో వైభవంగా ఊరేగించారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్, శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఏలిమ ఈశ్వరయ్య, మహిళా కన్వీనర్ మిడిదొడ్డి సువర్ణ, యువత కన్వీనర్ గంధం భాస్కర్, గ్రామస్తులు, సత్యసాయి భక్తులు, బాల వికాస్ విద్యార్థులు ,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ పత్రిక దినోత్సవం శుభాకాంక్షలు



**నిజాయితి, అచ్చంపేట :**
జాతీయ పత్రిక దినోత్సవం శుభాకాంక్షలు మహబూబ్ అలీ ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షులు మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్య సాధనకి నాలుగో స్తంభంగా బాసిల్లుతూ సమాజంలో ఆర్థిక రాజకీయ సామాజిక బాధ్యత అన్ని వర్గాల అంశాలను సమన్యాయం చేస్తూ సమాజ శ్రేయస్సు కోరుకునే ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ఎంతో సాహెూ పేతంనిర్ణయాలతో కఠినమైన సంఘటనలు జరిగిన ఎంత తుఫాను వచ్చినా ఎంత అగ్ని ప్రమాదాలు జరిగినా పోలేని ప్రయాణం చేయలేని అక్కడికి కూడా వెళ్లడానికి ప్రయత్నాలు చేసి అందరికీ భారత దేశ ప్రజలకి ఆదర్శంగా నిలిచిన వాళ్లే ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా వాళ్లందరికీ జాతీయపత్రిక దినోత్సవం శు భాకాంక్షలుచేతులెత్తి నమస్కారాలతో ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ అచ్చంపేట

# నేడు కేబినెట్ భేటీ.. కీలక అంశాలపై చర్చ

**నిజాయితి, హైదరాబాద్ :**
గిగ్ వర్కర్ల ముసాయిదా, ప్రజా పాలన వియోజత్సవాల ప్రణాళిక ఖరారు, సదస్సు నిర్వహణ, విదేశీ ప్రతినిధులకు సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, స్థానిక సంస్థల ఎన్నికలు, బిసి రిజర్వేషన్‌లపై చర్చ
మనతెలంగాణ/హైదరాబాద్: తెలంగాణ కేబినెట్ నేడు భేటీ కానుంది. మధ్యాహ్నం మూడు గంటలకు సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం ప్రారంభంకానుంది. ఇందులో ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. దీంతోపాటు బిసి రిజర్వేషన్ల అమలు, హైకోర్టు తీర్పుతో పాటు మిగతా అంశాలపై సుదీర్ఘంగా చర్చించే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. ఎన్నికల నిర్వహణపై ఈ భేటీలో భాగంగా మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకోనుంది.

రిజర్వేషన్ల పరిమితిపై స్పష్టమైన కోర్టు తీర్పులు ఉండటంతో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను ప్రభుత్వపరంగా అమలు చేయటం ఇబ్బందికరంగా మారడంతో పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్లను ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది.అయితే, ఈ అంశంపై మంత్రివర్గంలో లోతుగా చర్చించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించినట్టుగా



తెలిసింది. ఈ నేపథ్యంలోనే స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా ముందుకెళ్లాలన్న దానిపై మంత్రులతో సిఎం చర్చించనున్నారు. ఈ ఎన్నికలపై మంత్రుల అభిప్రాయాలతో పాటు న్యాయనిపుణుల సలహాలను తీసుకోనున్నారు.
పూర్తి సమాచారాన్ని అందుబాటులో.....
మంత్రివర్గం సమావేశం ఎజెండాకు సంబంధించిన సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని సిఎస్ రామకృష్ణారావు ఆయా శాఖల ఉన్నతాధికారులను ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తూ ప్రభుత్వం జీఓ జారీ చేయగా హైకోర్టు స్టే ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో నవంబర్‌లో జరగాల్సిన ఎంపిటిసి, జెడ్పీటిసి ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ వాయిదా వేసింది. ప్రజా పాలన విజయోత్సవాలపై..
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఈ డిసెంబర్ 07వ తేదీ నాటికి రెండేళ్లు పూర్తి కానుంది. దీంతో డిసెంబర్ రెండో వారంలో ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవాలను నిర్వహించనుంది. అందుకే ఈ ఉత్సవాల తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను ప్రభుత్వం కోరే అవకాశం ఉందని సమాచారం. ఉత్సవాల సందర్భంలో షెడ్యూల్ వెలువడితే ప్రజలు, పార్టీ గ్రామీణ క్యాడర్ మొత్తం ఎన్నికల్లో తలమునకలవుతారని ప్రభుత్వం భావిస్తోంది. ఈ దృష్ట్యా ఎన్నికల ప్రక్రియ డిసెంబర్‌లో ప్రారంభమవుతాయని తెలుస్తోంది. మరోవైపు ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ప్రభుత్వం డిసెంబర్ 8,9వ తేదీల్లో ఫ్యూచర్ సిటీలో 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్2025ను నిర్వహించనుంది. దీనికి దేశ, విదేశాల నుంచి 3 వేల మంది ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు హాజరు కానున్నారు. 9వ తేదీన 'తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్‌ను ఈ సదస్సులో ఆవిష్కరిస్తారు.
ఈ నేపథ్యంలోనే ప్రజా పాలన వియోజత్సవాల ప్రణాళిక ఖరారు, సదస్సు నిర్వహణ, విదేశీ ప్రతినిధులకు సౌకర్యాలు, భద్రత, ఏర్పాట్లపై కేబినెట్ సమావేశంలో చర్చించనున్నారు. ఇక జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పూర్తికావడంతో ఎన్నికల కోడ్ ముగిసింది. దీంతో ఇన్ని రోజులపాటు పెండింగ్‌లో ఉన్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై నిర్ణయాలు తీసుకునే అవకాశాలున్నాయి. గిగ్ వర్కర్ల ముసాయిదాపై కూడా కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉందని సమాచారం. ప్రస్తుతం జూబ్లీహిల్స్ గెలుపుతో మంచి జోష్‌లో ఉన్న కాంగ్రెస్ పార్టీ. ఇక ఆలస్యం చేయకుండా స్థానిక ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉందని పార్టీ

# నవీన్ యాదవ్‌కు గుడ్ న్యూస్..

## కీలక పదవి ఇవ్వనున్న సీఎం రేవంత్ !



**నిజాయితి, హైదరాబాద్ :**
నవీన్ యాదవ్.. తెలంగాణలో తీవ్ర చర్చకు తెరలేపిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా ఘన విజయం సాధించారు. ఈ బై ఎలక్షన్ లో దాదాపు 25 వేల ఓట్ల మెజార్టీతో విజయ దుందుభి మోగించారు. తన 16 ఏళ్ల పొలిటికల్ కెరీర్లో ఫస్ట్ టైమ్ విక్టరీ కొట్టారు. మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అనివార్యం కావడంతో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగి.. బీఆర్ఎస్ అభ్యర్థిపై భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఈ క్రమంలోనే ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం కీలక పదవి కట్టబెట్టనుందని జోరుగా చర్చ నడుస్తోంది.

పొలిటికల్ కెరీర్.. నవీన్ యాదవ్ తొలిసారిగా 2009లో ఎంఐఎం పార్టీ నుంచి యూసుఫ్‌గూడ డివిజన్ కార్పొరేటర్‌గా పోటీ చేసి టీడీపీ అభ్యర్థి మురళీ గౌడ్ చేతిలో ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014లో జరిగిన తొలి అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం తరఫున జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి టీడీపీ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ చేతిలో ఓడిపోయారు.

మళ్లీ 2015లో మరోసారి ఎంఐఎం అభ్యర్థిగా రహ్మత్‌నగర్ డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. కాగా 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీ మద్దతు లేకుండా స్వతంత్ర అభ్యర్థిగా జూబ్లీహిల్స్ నుంచి బరిలోకి దిగి 18,817 ఓట్లతో సరిపెట్టుకున్నారు. ఆ తర్వాత 2023లో అప్పటి పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తొలిసారిగా విజయం సాధించారు.

ప్రభుత్వ విప్ పదవి..

కాగా ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో విజయంతో నవీన్ యాదవ్ కు ప్రభుత్వ విప్ పదవి దక్కే అవకాశం ఉందని అంటున్నారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఆయనకు ప్రభుత్వ విప్ పదవి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం అసెంబ్లీలో ముగ్గురు ప్రభుత్వ విప్ లు ఉండగా.. మరో నలుగురిని నియమించుకునే అవకాశం ఉంది. దాంతో బీసీ సామాజికవర్గానికి చెందిన ఆయనకు పదవి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. అంతే కాకుండా హైదరాబాద్ నుంచి అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడంతో.. మరొకరికి మంత్రి పదవి ఇవ్వడం సాధ్యం కాదని విప్ పదవి ఇచ్చేందుకు అధిష్టనం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు చెబుతున్నారు.

మరోవైపు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో యాదవ సామాజిక వర్గం పెద్ద సంఖ్యలో ఉన్నారు. ఇన్నాళ్లు గ్రేటర్ పరిధిలో ఆ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్ లో లేరు. ఇప్పుడు నవీన్ యాదవ్ ఎమ్మెల్యేగా ఎన్నికవడంతో ఆయనకు ఆయా సమీకరణాలు కూడా కలిసొచ్చాయని స్పష్టం అవుతోంది.

# అందె శ్రీ గారి కి అక్షర నివాళి

పాము పడగపై పొదిగినట్టి – ఆ పాద ముద్రలు ఎవరివో
పాడే కోయిల పాటలోన – ఆ పాట మదురిమ ఎక్కడిదో
వెదెరు ముక్కలో దాగివున్న – ఆ వేల రాగములు ఎవరివో
నెమలి ఫింఛములు అద్దుకున్న – హరి విల్లు రంగులూ ఎక్కడివో
పంచభూతముల కన్న వింతల – పకృతి తత్వము పాడవె మనసా

పాము పడగపై పొదిగినట్టి – ఆ పాద ముద్రలు ఎవరివో
పాడే కోయిల పాటలోన – ఆ పాట మదురిమ ఎక్కడిదో

ప్రాణికోటిలో ప్రణవగీతమై – పల్లవించునది ఎవ్వరో
పండుతున్న ప్రతి విత్తనానికి – పాలుదాపినది ఎవ్వరో
నేలకు నింగికి నిచ్చనలేసే – నీటిధారలు ఎక్కడివో
నీటిలోన జీవించే ప్రాణులను – నిదురపుచ్చునది ఎవ్వరో
చూడముచ్చట సృష్టి విలాసము – ఎంత పాడినా తనివి తీరదు

పాము పడగపై పొదిగినట్టి – ఆ పాద ముద్రలు ఎవరివో
పాడే కోయిల పాటలోన – ఆ పాట మదురిమ ఎక్కడిదో

ఉమ్మ నీరులో ఊరే శిశువుకు – ఊపిరిలూదే దెవ్వరో
పరిమళాలు వెదజల్లే కస్తూరి – పండించునది ఎవ్వరో
మినుగు మేనులొ మిలమిల మెరిసే – మణిదీపాలు ఎక్కడివో
గంట లోపల చిక్కుకున్న – ఆ కంఠ నాదము ఎవ్వరిదో
అబ్బురపరిచే అద్భుతాలతో అలరారే ఆ కాలగమమున

పాము పడగపై పొదిగినట్టి – ఆ పాద ముద్రలు ఎవరివో
పాడే కోయిల పాటలోన – ఆ పాట మదురిమ ఎక్కడిదో

# కేసీఆర్ కు మరో బిగ్ షాక్..

## కాంగ్రెస్ కు టచ్ లో 10మంది ఎమ్మెల్యేలు.. ఎవరంటే!

**నిజాయితి, హైదరాబాద్ :**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓటమి బిఆర్ఎస్ పార్టీకి భారీ షాకిచ్చింది. అయితే త్వరలో మరో భారీ షాక్ బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ చూడబోతున్నారు అని పార్టీ శ్రేణులలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఓటమితో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులలో నైరాశ్యం ఆవహించింది.

### ▸▸ కేసీఆర్, కేటీఆర్ రాజకీయాలపై పార్టీ శ్రేణుల్లో చర్చ

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్ హౌస్ కి మాత్రమే పరిమితం కావడం, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బాధ్యత కేటీఆర్ భుజాల మీద వేసుకున్నప్పటికీ అక్కడ బిఆర్ఎస్ ఓటమిపాలు కావడం పార్టీ శ్రేణులలో చర్చనీయాంశంగా మారింది. కెసిఆర్ ఇకపై పార్టీని పట్టించుకుంటారా లేదా అన్నది పార్టీ ముఖ్య నేతలలో జరుగుతున్న చర్చ. మరోవైపు కేటీఆర్ నాయకత్వంలో ఉపఎన్నికలో ఓడిపోవడం కేటీఆర్ ను ఒక ఫెయిల్యూర్ లీడర్ గా నిలబెట్టింది.

### ▸▸ కారు దిగనున్న మరో పదిమంది ఎమ్మెల్యేలు

ఈ క్రమంలో కేటీఆర్ ని నమ్ముకుంటే రాజకీయాలలో నట్టేట మునుగుతామా అన్న చర్చ పార్టీలో జోరుగా సాగుతుంది. ఇప్పటికే పదిమంది గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ కు షాకిచ్చి కాంగ్రెస్ గూటికి చేరిన విషయం తెలిసిందే. అయితే తాజా రాజకీయ పరిణామాలతో మరో పదిమంది గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వైపు చూస్తున్నట్లు సమాచారం. ఈ నేతలు ఎప్పటినుంచో ఢిల్లీ పెద్దలతో టచ్లో ఉన్నట్టుగా ప్రస్తుతం రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది.

### ▸▸ జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక తర్వాత పార్టీమారే ఆలోచనలో గులాబీ ఎమ్మెల్యేలు



గత కొంతకాలంగా ఈ నేతలు రాష్ట్రంలో రాజకీయ పరిణామాలను నిశితంగా గమనిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలలో కాంగ్రెస్ పార్టీ పైన వ్యతిరేకత పెరుగుతుంది అని భావిస్తున్న క్రమంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి వెళితే భవిష్యత్తులో ఇబ్బంది పడతామేమో అన్న ఆలోచనతో పార్టీ మారకుండా ఆగిపోయిన నేతలు, తాజాగా జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఇచ్చిన తీర్పుతో ప్రజాక్షేత్రంలో బిఆర్ఎస్ పార్టీకి ఆదరణ లేదన్న విషయాన్ని గుర్తించి పార్టీ మారాలని ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది.

### ▸▸ గ్రేటర్ హైదరాబాద్ లోనే గులాబీ పార్టీకి పెద్ద దెబ్బ

ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం తర్వాత పలువురు అధికార పార్టీకి పార్టీ మారే తమ ఆలోచనకు సంబంధించి సంకేతాలు పంపుతున్నట్టు కాంగ్రెస్ వర్గాలలో ప్రచారం జరుగుతుంది. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని సుమారు పదిమంది గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు పార్టీ మారేందుకు రెడీగా ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. ఇదే గనుక జరిగితే గులాబీ అధినేత కేసిఆర్ కు కోలుకోలేని దెబ్బ తగులుతుంది అన్నది మాత్రం ఖాయంగా కనిపిస్తుంది.

### ▸▸ చేరికలపై కాంగ్రెస్ అధిష్టానం ఆలోచన

అయితే ప్రస్తుత పరిస్థితులలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకోవడం వల్ల తలెత్తే న్యాయపరమైన, రాజకీయపరమైన అంశాలపైన కాంగ్రెస్ అధిష్టానం ఆరా తీస్తున్నట్లు గా తెలుస్తోంది. ఇక నిన్న ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలను సీఎం రేవంత్ రెడ్డి, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించిన నవీన్ యాదవ్ కలిశారు. ఈ సమయంలో కూడా బీఆర్ఎస్ పార్టీ నుండి పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేందుకు సుముఖంగా ఉన్నారన్న విషయం పైన చర్చ జరిగినట్టు తెలుస్తోంది. ఏదేమైనా అదే గనుక జరిగితే కెసిఆర్ పార్టీకి భయంకరమైన దెబ్బ తగిలినట్టే.

# 42 శాతం సాధనకై సంతకాల శిబిరం



**నిజాయతి, జడ్చర్ల, :**
మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మున్సిపాలిటీ అంబేద్కర్ చౌరస్తాలో బీసీ జెఏసి,బీసీ జాగృతి సేన, బీసీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో చట్ట బద్ధతతో కూడిన 42% రిజర్వేషన్ల సాధనకై సంతకాల సేకరణ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు డా.సి.లక్ష్మారెడ్డి గారు హాజరయ్యారు.బీసీ రిజర్వేషన్ల సాధనకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ మాజీ మంత్రి సంతకం చేశారు.



# నగరంలో 'నేపాలీ గ్యాంగ్' హల్ చల్.. పట్టపగలే చోరీలు..!

**నిజాయితి, హైదరాబాద్ :**
హైదరాబాద్ మహానగరం విశ్వ నగరంగా అభివృద్ధి చెందుతోంది. 2025 నాటికి హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతం జనాభా 1.12 కోట్లు ఉండొచ్చని అంచనా. భాగ్యనగరంలో 2023లోనే కోటి జనాభా దాటింది. లక్షలాది కుటుంబాలు ఇక్కడ నివాసం ఉంటున్నాయి. పేద, మధ్య తరగతి నుంచి బిలియనీర్ల వరకూ ఇక్కడ స్థిరపడ్డారు. అలాగే అన్ని రాష్ట్రాల ప్రజలు ఇక్కడ జీవనం సాగిస్తున్నారు. దీంతో హైదరాబాద్ మహా నగరం మినీ ఇండియాగా అభివృద్ధి చెందుతోంది. అయితే నగరంలో నేపాలీ గ్యాంగ్ మరోసారి హల్ చల్ చేస్తోంది. ఇందుకు తాజాగా జరిగిన ఘటనే నిదర్శనం..

సికింద్రాబాద్ కారా?నా పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ షాకింగ్ ఘటన జరిగింది. ఇంట్లో పనివాళ్ళుగా నటిస్తూ ఇంటి యజమానికి మత్తుమందు ఇచ్చి అక్కడి నుంచి డబ్బు, నగలతో పరార్ అయిన ఘటన ఇప్పుడు నగర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఓనర్ ఇంట్లో నుంచి దాదాపు రూ.50 లక్షల విలువైన బంగారు నగలు, డబ్బుతో నేపాలీ గ్యాంగ్ జంప్ అయినట్లు సమాచారం. యజమాని చేతులు, కాళ్లు కట్టేసి.. నోటికి ప్లాస్టర్ వేసి ఈ దారుణానికి పాల్పడినట్లు తెలుస్తోంది.



హైదరాబాద్.. కారా?నా పోలీస్ స్టేషన్ పరిధిలోని గన్ రాక్ ఎన్‌క్లేవ్ లో ఈ దోపిడీ జరిగింది. రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్ కెప్టెన్ గిరి (75) అనే వ్యక్తి ఇంట్లో పనిచేసే నేపాలీ దంపతులు.. ఈ దారుణానికి పాల్పడ్డారు. గత నెలలోనే పనిలో చేరిన వీళ్లు.. నమ్మకస్తులుగా నటిస్తూ.. ఇలా అదును చూసి చోరీకి పాల్పడ్డారు. ఇటీవల గిరి.. తన భార్య, కుటుంబంతో కలిసి ఫంక్షన్ కు వెళ్లాడు. ఆ తర్వాత ఫంక్షన్ నుంచి గిరి ఒక్కడు మాత్రమే తిరిగొచ్చారు. అయితే అంతకు ముందే ఆ ఇంట్లో పనిచేసే నేపాలీ దంపతులు రాజు, పూజ.. మరో నలుగురితో కలిసి పక్కా ప్లాన్ వేశారు. అదును కోసం వేచి చూశారు. ఈ క్రమంలో ఫంక్షన్ నుంచి గిరి ఒక్కరే రావడంతో.. అతని కాళ్లు, చేతులు కట్టేసి.. నోటికి ప్లాస్టర్ వేశారు.

అనంతరం రూ. 50 లక్షల విలువైన బంగారం, నగదును దోచుకుని.. అలాగే గిరి ఒంటిపై ఉన్న బంగారాన్ని కూడా లాక్కుని అక్కడినుంచి పరారయ్యారు. అయితే స్థానికుల సాయంతో గిరి బయటపడ్డాడు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించారు. మూడు టీంలను రంగంలోకి దింపి వారికోసం గాలిస్తున్నారు. నిందితుల్ని త్వరలోనే పట్టుకుంటామని ఏసీపీ రమేష్ తెలిపారు.

# జర్నలిస్టుల ఉదారత్వము

## సంచార జాతి కుటుంబాలకు దుప్పట్ల పంపిణి



**నిజాయితి, నాగర్‌కర్నూల్ :**
జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం సంచార జాతి కుటుంబాలకు టియుడబ్ల్యుజే (ఐజెయు) పట్టణ కమిటీ జర్నలిస్టుల ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు.

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి మద్దతుగా పాల్గొన్న సీనియర్ జర్నలిస్టు కందికొండ మోహన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, చలికాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంచార జాతి పేద కుటుంబాలకు కొంత ఉపశమనాన్ని అందించాలనే లక్ష్యంతో తమ వంతు సహకారంగా టియుడబ్ల్యుజే (ఐజెయు) నాగర్‌కర్నూల్ పట్టణ కమిటీ ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ సూచనల మేరకు ఈ కార్యక్రమం పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి మల్లేష్, కార్యదర్శి మొల్ల శ్రీశైలం, కోశాధికారి చిగుళ్లపల్లి రమణ కుమార్, జిల్లా కమిటీ ఈసీ మెంబర్ ప్రసాద్ సాగర్, తాలూకా కమిటీ జాయింట్ సెక్రెటరీ హాకీం భరత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని మోహన్ ప్రశంసించారు.

కార్యక్రమంలో స్థానిక నాయకులు, జర్నలిస్టులు బండారు ఆనంద్‌తో పాటు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.